RNI No.TELTEL/2023/12249

# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం..... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు... సంపుటి : 02 సంచిక : 154 వెల: 4/-

విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

Dr. RAHUL KUMAR 9989834020
K. Naveen Kumar 94406 53413

గురువారం 05 జూన్ 2025 SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, WARANGAL, VIJAYWADA, TIRUPATI, http://hyderabadpulsenews.com పేజీలు 04

## విజయోత్సాహంలో
# ఘోర విషాదం

- ఆర్‌సిబి విజయోత్సవ సభలో అపశృతి
- చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట
- ఘటనలో పదిమంది మృతి....50మందికి గాయాలు
- భారీగా తరలివచ్చిన అభిమానులతో స్టేడియం వద్ద తోపులాట
- కంట్రోల్ చేయలేక చేతులెత్తేసిన బెంగళూరు పోలీసులు
- బెంగుళూరు చేరుకున్న ఆర్‌సిబి జట్టుకు డిప్యూటీ సిఎం స్వాగతం



**బెంగళూరు,జూన్4** హైదరాబాద్ పల్స్
బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం దగ్గర అపశ్రుతి చోటు చేసుకుంది. ఆర్‌సిబి విజయోత్సాహంలో విషాదం చోటుచేసుకుంది. క్రికెటర్ల విజయోత్సవాతన్ని కళ్లారాచూడాలని తరలివచ్చిన అభిమానుల తోపులాట తొక్కిసలాటకు దారితీసింది. ఈ క్రమంలో పదిమంది మృత్యువాతపడ్డారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత కప్పు సాధించిన ఆనందంలో అభిమానులు భారీగా చిన్నస్వామి స్టేడియం వద్దకు చేరుకున్నారు. దీంతో అక్కడ భారీగా తొక్కిసలాట జరిగింది. చిన్నస్వామి స్టేడియం లోపలికి అభిమానులు తోసుకెళ్లేందుకు ప్రయత్నించారు. బారికేడ్లు దూకి స్టేడియంలోకి వెళ్లేందుకు అభిమానులు ప్రయత్నించారు. భారీ సంఖ్యలో వచ్చిన అభిమానులను పోలీసులు నియంత్రించలేకపోయారు. దీంతో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో పది మంది మృతి చెందారు. మరో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. దాదాపు 50 మంది గాయాలపాలయ్యారు.వారిని వివిధ అస్పత్రులకు తరలించారు.అభిమానులను నియంత్రించేందు కు చిన్నస్వామి స్టేడియం దగ్గర పోలీసులు లాఠీఛార్జ్ ప్రారంభించారు. స్టేడియం ఖాళీ చేయాలని అభిమానులకు పోలీసులు విజ్ఞప్తి చేశారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవ కార్యక్రమం సందర్భంగా పెను విషాదం చోటు చేసుకుంది. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఆర్సీబీ.. ఐపీఎల్ లో తొలి టైటిల్ సాధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ జట్టుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో స్టేడియం వద్దకు వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. స్టేడియం గేట్లు, సమీపంలోని గోడలు, చెట్లు ఎక్కారు. గేట్-2 నుంచి స్టేడియంలోకి వెళ్లేందుకు ఒక్కసారిగా దూసుకెళ్లారు. అభిమానులను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయాల్సి వచ్చింది. దీంతో ఒక్కసారిగా తోపులాట జరిగింది. ఈ ఘటనలో 10 మంది మృతి చెందగా, 50 మందికి పైగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల్లో ఆరుగురు పురుషులు, నలుగురు మహిళలు ఉన్నారు. ఎన్నో పరాభవాల తర్వాత ఆర్సీబీ కల నెరవెరడంతో దేశవ్యాప్తంగా బెంగళూరు టీమ్ అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటు-న్నారు. ఆర్సీబీ టీమ్ ట్రోఫీతో తొలిసారి బెంగళూరుకు రాగా.. ఫ్యాన్స్ ఘన స్వాగతం

మిగతా 2వ పేజిలో..

## నాలుగు సంవత్సరాల్లో
# 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

- మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణం
- లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసిన పొంగులేటి



**ఖమ్మం, జూన్4** హైదరాబాద్ పల్స్
ఇందిరమ్మ ఇళ్లలో అర్హులందరికీ న్యాయం చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మొదటి విడతలో భాగంగా అందజేస్తున్నామని ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లను ఇస్తున్న తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, పేదవారి పట్ల ప్రేమ అభిమానాలు ఉన్నాయని తెలిపారు. బుధవారం ఖమ్మం జిల్లాలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల సత్యనారాయణపురంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. వచ్చే నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా ఉండి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు

మిగతా 2వ పేజిలో..

## ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై
# మంత్రి దామోదర ఆరా

### ఫుడ్ పాయిజనింగ్‌పై విచారణకు ఆదేశం

**హైదరాబాద్, జూన్4** హైదరాబాద్ పల్స్: తెలంగాణ అవతరణ దినోత్సవం రోజు ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో చోటు-చేసుకున్న ఫుడ్ పాయిజన్ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. జూన్ 2న జరిగిన ఈ ఘటనపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ స్పందించారు. మొత్తం 92 మంది రోగులు అస్వస్థతకు గురవగా, వారిలో 18 మందిని తీవ్రంగా ఉండటంతో ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మిగిలిన వారిని గాంధీ ఆసుపత్రి, ఉస్మానియా సహా ఇతర

మిగతా 2వ పేజిలో..

## నేరస్థుల్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు

- నేరం చేసి మళ్ళీ ప్రభుత్వంపైనే నిందలు
- జగన్‌లా కక్షసాధింపు రాజకీయాలు సరికాదు
- జగన్ తప్పులు రుజువైతే చట్టప్రకారం చర్యలు
- కేబినెట్ భేటీలో మంత్రులతో సిఎం చంద్రబాబు




**అమరావతి,జూన్4**హైదరాబాద్ పల్స్:
ఒకప్పుడు నేరస్థుల్ని రాజకీయ నాయకులు కలవాలంటేనే భయపడేవారన్న చంద్రబాబు.. ఇప్పుడు నేరస్థుల్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. నేరస్థులకు తాము అండగా ఉన్నామని ప్రజలకు సందేశమిస్తూ రాజకీయాల్ని ఎటు తీసుకుపోతున్నారో అర్థం కావట్లేదని దుయ్యబట్టారు. తప్పు చేసిన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. ఈ మేరకు కేబినెట్ సమావేశంలో

మిగతా 2వ పేజిలో..

## 2027 మార్చి 1 నుంచి
# జనాభా లెక్కల సేకరణ

- అప్పడే కులగణన కూడా జరిగే అవకాశం
- కేంద్ర అధికార వర్గాల వెల్లడి

**న్యూఢిల్లీ,జూన్4**హైదరాబాద్ పల్స్:
దేశవ్యాప్త జనగణన ఎప్పుడు నిర్వహిస్తారోనన్న ఎదురుచూపులకు తెరపడనుంది. జనగణనపై కేంద్రం స్పష్టత ఇచ్చింది. ఈ మేరకు కేంద్రం సన్నద్ధమవుతోంది. 2027 మార్చి 1 నుంచి జనాభా లెక్కింపు జరగనుందని కేంద్ర అధికార వర్గాలు వెల్లడించాయి. దీంతో పాటు కులగణన కూడా నిర్వహించనున్నట్లు తెలిపాయి. హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కశ్మీర్, ఉత్తరఖండ్, లద్దాఖ్‌లతో పాటు- కేంద్ర పాలిత ప్రాంతాల్లో మాత్రం 2026 అక్టోబర్ ప్రారంభంలోనే లెక్కింపు మొదలుపెట్టే అవకాశం ఉందని

మిగతా 2వ పేజిలో..

## ఇంటర్ విద్యార్థులకు
# పుస్తాకాల పంపిణీ

- జూన్ రెండో వారానికి పంపిణీ పూర్తి
- ఇంటర్ బోర్డు ప్రకటన

**హైదరాబాద్, జూన్4** హైదరాబాద్ పల్స్
విద్యార్థులకు పుస్తకాల పంపిణీపై ఇంటర్ బోర్డు కీలక ప్రకటన చేసింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో చదువుతున్న విద్యార్థులకు 2025-26 విద్యా సంవత్సరానికి పాఠ్య పుస్తకాల ముద్రణ, పంపిణీ కార్యక్రమం ప్రారంభం అయిందని తెలిపింది. మొదటి సంవత్సర విద్యార్థులకు తెలుగు అకాడమీ ద్వారా

మిగతా 2వ పేజిలో..

## రాజకీయ దురుద్దేశంతో
# కేసీఆర్‌కు నోటీసులు

- కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారు
- ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత




**హైదరాబాద్, జూన్4 :**
రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు జారీ చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. మొత్తం తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్లేనని..మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో తెలంగాణ జాగృతి హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించింది. ధర్నాలో కవిత పాల్గొని మాట్లాడారు. తెలంగాణ భూములకు నీళ్లు ఇవ్వడం కేసీఆర్ చేసిన తప్పా ? తెలంగాణను అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలబెట్టడం తప్పా? అంటూ మండిపడ్డారు. కాళేశ్వరం కమిషన్ కాదు.. అది కాంగ్రెస్ కమిషన్, రాజకీయ కమిషన్ కాళేశ్వరం అంటూ విమర్శించారు. ప్రాజెక్టు అంటే కేవలం మూడు బ్యారేజీలే కాదని.. ఆ ప్రాజెక్టులో 21 పంప్ హౌస్‌లు, 15 రిజర్వాయర్లు, 200 కిలోమీటర్ల మేర టన్నెల్ ఉందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో 1500 కిలోమీటర్ల మేర కాలువలు ఉన్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎత్తిపోసిన మట్టితో దాదాపు

మిగతా మిగతా 2వ పేజిలో..

# విజయోత్సాహంలో ఘోర విషాదం

**మొదటిపేజీ తరువాయి..** పలికారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విమానాశ్రయానికి వెళ్లి ఆర్సీబీ జట్టుకు స్వాగతం పలికారు. విరాట్ కోహ్లీ, కృనాల్ పాండ్య, టిమ్ డేవిడ్, దినేశ్ కార్తిక్‌లకు ఆయన పుష్పగుచ్ఛం అందించి స్వాగతం చెప్పారు. అనంతరం బెంగళూరు జట్టు ప్రత్యేక బస్సులో విధాన సౌధకు చేరుకుంది. ఈ క్రమంలో వేలాది అభిమానులు ఆర్సీబీ జెండాలు చేతబూని విధాన సౌధ వద్దకు చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా 'ఎర్రసముద్రాన్ని' తలపించింది. ఆర్సీబీ ఆటగాళ్లు బస్సులో వస్తున్న మార్గంలోనూ అభిమానులు సందడి చేశారు.

# నేరస్థుల్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు

**మొదటిపేజీ తరువాయి..** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. తనను జైల్లో పెట్టారని.. జగన్‌ను కూడా జైలులో పెడతామంటే ఎలా కుదురుతుంది.. అది కరెక్ట్ కాదు కదా' అని మంత్రులతో సీఎం అన్నారు. బుధవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా.. 'జగన్ తప్పు చేశాడు కదా? మనం ఎందుకు చర్యలు తీసుకోకూడదని మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రశ్నించగా.. 'అతను తప్పులు చేసినట్లు రుజువులు ఉంటే చట్టానికి దొరికితే మనం చర్యలు తీసుకోవాలి. మంత్రులు చాలా జాగ్రత్తగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇది వరకు నేరస్థులు ప్రభుత్వానికి బయపడి వెళ్ళిపోయేవారని.. ఇప్పుడు మనం నేరస్థులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నేరం చేసి మళ్ళీ ప్రభుత్వంపైనే నిందలు వేసే పరిస్థితి నేడు నెలకొందని తెలిపారు. గంజాయ్ బ్యాచ్ నేరాలు చేసిందని.. తప్పులు చేసి.. తిరిగి ప్రభుత్వంపైనే నెడుతున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా సీఎంకు మంత్రులు అభినందలు తెలిపారు. కూటమిలోని పక్షాల మధ్య సమన్వయం బాగా ఉందని సీఎం అన్నారు. పీ4కు సంబంధించి ప్రతి జిల్లాలో ఒక కార్యాలయం ఏర్పాటు- చేయాలన్నారు. నియోజకవర్గం వరకు వెళ్ళాలని మంత్రులకు సూచించారు. విజయ మాల్య లాంటి వాళ్ళు డబ్బులు తిని వెళ్ళిపోయారని.. రాజకీయ ముసుగులో ఉండి జగన్ నేరాలు చేస్తున్నారని విమర్శించారు. నేరస్థులను కూడా ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. జగన్, మిథున్ రెడ్డి ఇద్దరిలో ఎవరు ముందు జైలుకు వెళ్తారనే అంశంపై వైసీపీలో చర్చ జరుగుతోందని అన్నారు. తప్పులు చేసిన వారు ఎవరు కూడా తప్పించుకోకూడదని స్పష్టం చేశారు. చట్టం, న్యాయ ప్రకారం వెళ్ళాలని సీఎం తెలిపారు. నేరస్థుడు నేరం చేసి బయటకు వెళ్లిన తరువాత అతను ఏం చేస్తున్నాడనేది తెలుసుకోవాలన్నారు. ఆ సిస్టం వెంటనే అమలు చేయాలని చెప్పారు. రాష్ట్రంలో ప్రమాదకర రాజకీయాలు నడుస్తున్నాయని మంత్రులతో సీఎం చంద్రబాబు అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో తప్పులు చేసిన పెద్దలు ఇంకా బయటే తిరగటం సబబు కాదని పలువురు మంత్రులు అభిప్రాయపడ్డారు. ఏ తప్పూ చేయకుండానే తెలుగుదేశం నాయకుల్ని గత ప్రభుత్వంలో జైలుకు పంపారని మంత్రి సంధ్యారాణి గుర్తు చేశారు. మనల్ని అన్యాయంగా వేధించారని మనమూ వేధించటం సరికాదన్న చంద్రబాబు.. గత ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై పారదర్శకంగా విచారణ జరుపుతామన్నారు. నేరం రుజువైతే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్నారు. రాజకీయ కక్ష సాధింపులు మన ధోరణి కాదని.. ఈ తేడాను ప్రతి ఒక్కరూ గమనించాలని సూచించారు.

# ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై మంత్రి దామోదర ఆరా

**మొదటిపేజీ తరువాయి..** బృందాలు పర్యవేక్షిస్తున్నాయి. ఈ ఘటనపై మంత్రి దామోదర రాజ నరసింహ మాట్లాడుతూ, ఫుడ్ పాయిజన్ కు కారణంగా ఆసుపత్రిలో అందించిన ఆహారమే అని ప్రాథమికంగా నిర్ధారణ అయినట్లు- వెల్లడించారు. అదనంగా అందించిన స్వీట్ కూడా అనారోగ్యానికి కారణమైనట్లు- అనుమానం వ్యక్తం చేశారు. ప్రస్తుతం బాధితుల ఆరోగ్యం మెరుగవుతోందనీ, ప్రాణాలకు ఎటువంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. వారు రెండు రోజుల్లో పూర్తిగా కోలుకుంటారని చెప్పారు. ఈ ఘటనకు కారణమైన డైయట్‌ను పర్యవేక్షించే కాంట్రాక్టర్ పనితీరు సంతృప్తికరంగా లేనందున అతని కాంట్రాక్టును రద్దు చేసినట్టు- మంత్రి తెలిపారు. ఇదే సమయంలో ఘటనపై సమగ్ర విచారణ కోసం ఒక ప్రత్యేక కమిటీని నియమిం చామని, కమిటీ నివేదిక వచ్చిన వెంటనే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ ఘటనపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయింది. ఇక ఫుడ్ పాయిజన్ కారణంగా మరణించిన వ్యక్తి కరణ్‌కు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉన్నట్లు- మంత్రి పేర్కొన్నారు. కరోనా వ్యాప్తి కోణంలో ఈ ఘటనపై ఆందోళన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో కలుషితాహారం ఘటనలో మంగళవారం ఒక రోగి మృతి చెందడంతో పాటు- 70 మంది అస్వస్థతకు గురయ్యారు. బుధవారం కూడా పలువురు రోగులు డయేరియా లక్షణాలతో బాధపడుతున్నారు. వీరిలో 18 మందిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కలుషితాహార ఘటనపై ఎర్రగడ్డ ఆసుపత్రిలో డీఎంఈ, డీఎంహెచ్‌వో, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు విచారణ చేస్తున్నారు. తాగునీరు కలుషితమైందా? అనే కోణంలోనూ పరిశీలిస్తున్నారు. ఈ సంఘటనకు కారణాలు తెలుసుకునేందుకు నమూనాలను పరీక్షలకు పంపారు.

# ఇంటర్ విద్యార్థులకు పుస్తాకాల పంపిణీ

**మొదటిపేజీ తరువాయి.** పాఠ్య పుస్తకాల ముద్రణ పూర్తయిందని వెల్లడించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు పుస్తకాల పంపిణీ ఇప్పటికే ప్రారంభం కాగా, జూన్ మొదటి వారంలో పంపిణీ పూర్తి అవుతుందని స్పష్టం చేసింది. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పుస్తకాల ముద్రణ తుది దశలో ఉందని పేర్కొంది. జూన్ మొదటి వారంలోపుగా ముద్రణ పూర్తవుతుందని.. 2024-25 సంవత్సరానికి వినియో గించగా మిగిలిన పుస్తకాలను అవసరమైన చోట్ల పంపిణీ చేస్తున్నామని తెలిపింది. జూన్ మధ్య నాటికి 100 శాతం పుస్తకాల పంపిణీ పూర్తి చేస్తామని.. విద్యార్థులకు సకాలంలో పుస్తకాలు అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేసింది. కాగా.. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ కాలేజీలు సోమవారం తెరుచుకోనున్నాయి. ఈ ఏడాది నుంచి విద్యా సంవత్సరం సమయాల్లో ఇంటర్ బోర్డు మార్పులు తీసుకొచ్చింది. ప్రతి సంవత్సరం జూన్ 1 నుంచి విద్యా సంవత్సరం ప్రారంభమవుతుండగా ఈ ఏడాది ఏప్రిల్ 1నే ప్రారంభించారు. ఏప్రిల్ 1 నుంచి 23 వరకు తరగతులు నిర్వహించి, ఆపై వేసవి సెలవులు ఇచ్చారు. తిరిగి 2025-26 విద్యా సంవత్సరం పునఃప్రారంభం కానుంది. ఈ సంవత్సరం నుంచే కొత్తగా ఎంబైపీసీ చదివే అవకాశం విద్యార్థులకు కల్పించారు.

# నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

**మొదటిపేజీ తరువాయి..** ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఆడబిడ్డ, తమ్ముడి కళ్లల్లో ఆనందాన్ని చూస్తుంటే భావోద్వేగానికి లోనవుతున్నామని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే మంచి పనిచేస్తే వారి నుంచి వచ్చే స్పందన గొప్పగా ఉంటు-ందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా సన్నబియ్యం ఇస్తున్నామని వెల్లడించారు. పది సంవత్సరాల్లో మాజీ సీఎం కేసీఆర్‌కి రేషన్ కార్డులు కూడా ఇవ్వాలనే ఇంగిత జ్ఞానం లేదని ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో 19 లక్షల మంది పేర్లను కొత్తగా రేషన్ కార్డులో జమచేశామని ప్రకటించారు. ధనిక తెలంగాణ రాష్ట్రాన్నిగత కేసీఆర్ ప్రభుత్వంలో అప్పుల్లోకి నెట్టారని పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ధనిక రాష్ట్రంలో రూ.8 లక్షల 19 వేల కోట్ల అప్పు చేసి పోతే.. ప్రతి నెల రూ.6,500 కోట్ల వడ్డీని తమ ప్రభుత్వం కడుతూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకుల మాదిరిగా పేదోళ్ల గురించి మొసలి కన్నీరుని ఇందిరమ్మ ప్రభుత్వం కార్చబోదని చెప్పారు. ఇందిరమ్మ ప్రభుత్వం గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. ఊకదంపుడు ఉపన్యాసాలు, కాలయాపన చేసే కబుర్లు చెపితే ప్రజలు నమ్మరని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో ఆయన కుటు-ంబ సభ్యులు కట్టు-కున్న ప్యాలెస్‌లు, అధికారులు, ప్రజాప్రతినిధులు నివసించే బంగ్లాల మీద పెట్టిన ఖర్చు, శ్రద్ధ పేదవారి ఇంటి మీద ఎందుకు పెట్టలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో రూపాయి ఖర్చు పెడితే రాజకీయంగా ఏం లాభం వస్తోందనే ఆలోచించారని అన్నారు. పేదవారికి ఖర్చు పే-÷-టటె- ప్రతి రూపాయి వారికి అందుతుందా లేదా అని కూడా కేసీఆర్ కనీసం ఆలోచించలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు.

# రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు

**మొదటిపేజీ తరువాయి..** 300 పిరమిడ్లు కట్టవచ్చునని.. కాళేశ్వరంలో వాడిన స్టీల్‌తో వంద ఈఫిల్ టవర్లు కట్టవచ్చున్నారు. కాళేశ్వరంలో పోసిన కాంక్రీట్‌తో 50 బూర్జు ఖలీఫాలు కట్టవచ్చునని తెలిపారు. అంత భారీ ప్రాజెక్టు కాళేశ్వరమని.. ప్రాజెక్టు పూర్తయితే 35 శాతం తెలంగాణ భూభాగానికి నీళ్లు అందిస్తుందన్నారు. 40 టీ-ఎంసీలతో హైదరాబాద్‌కు శాశ్వతంగా నీళ్లు ఇచ్చే ప్రాజెక్టు కాళేశ్వరమని.. మన పరిశ్రమలకు 16 టీ-ఎంసీల నీళ్లు అందించే ప్రాజెక్టు కాళేశ్వరమని.. 90 మీటర్ల అడుగున ఉండే నీళ్లను 600 మీటర్లపైకి.. ఎత్తిపోసే ప్రాజెక్టు కేసీఆర్‌దేనన్నారు. గట్టి గుండె కాబట్టి అంత పెద్ద ప్రాజెక్టును నిర్మించారని.. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కలలో కూడా అంతపెద్ద ప్రాజెక్టును కట్టాలన్న ఆలోచన రాదన్నారు. తెలంగాణ సస్యశ్యామలం కావాలని కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరమని.. దాదాపు 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించే ప్రాజెక్టుపై కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. కేసీఆర్‌ని బద్నాం చేయడానికి మాత్రమే కాళేశ్వరం కమిషన్ వేసిందని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేస్తూ 90 శాతం పనులను మెఘా కృష్ణారెడ్డి కంపెనీకి ఇచ్చారని.. మేడిగడ్డకు చిన్న చిన్న మరమ్మతులు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పొలాలను ఎండబెడుతోందని.. కాళేశ్వరం ప్రాజెక్టులో 15 పంప్ హౌస్ పనులు చేసిన మెఘా కృష్ణారెడ్డిని కమిషన్ ముందుకు పిలిచే ధైర్యం రేవంత్ రెడ్డికి లేకపోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల కోసం, కాంట్రాక్టర్ల కోసం మాత్రమే పనిచేస్తోందని మండిపడ్డారు. 90 శాతం పంప్‌హౌస్‌ల పనులు చేసిన కాంట్రాక్టర్‌ను ఎందుకు వదిలేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పౌరుషాన్ని చూపించాల్సిన సమయం వచ్చిందని.. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు వ్యతిరేకించడం లేదంటూ నిలదీశారు. తెలంగాణ నీళ్లను ఏపీకి తరలించుకుపోతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు కేంద్రానికి ఫిర్యాదు చేయడం లేదని.. గోదావరి - పెన్నా అనుసంధానం పేరిట నీళ్లు తరలింపును తక్షణమే అడ్డుకోవాలన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. చంద్రబాబు ఎన్డీఏలో ఉన్నందున జల దోపిడి చేసినా రాష్ట్ర బీజేపీ నాయకులు ప్రశ్నించడం లేదన్నారు. ఎనిమిది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నా రాష్ట్రానికి కేంద్రం నుంచి ఏమీ తేవడం లేదన్నారు. బీజేపీలో ఉన్న ఒకే ఒక తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా మాట్లడకపోవడం శోచనీయమన్నారు. బకనచర్ల ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేసే బాధ్యతను ఈటల రాజేందర్ తీసుకోవాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకొచ్చే బాధ్యతను కూడా ఈటల రాజేందర్ తీసుకోవాలన్నారు. గోదావరి నీటిలో వెయ్యి టీ-ఎంసీల హక్కును సాధించే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. మంచిర్యాల, రామగుండం ప్రాంతంలో ధర్నాకు వస్తున్న జాగృతి కార్యకర్తలను అరెస్టు చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం ఎందుకు ఇంత భయపడుతున్నది? ధర్నాను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమన్నారు. హైదరాబాద్‌లో ధర్నా చేయనివ్వకపోతే జిల్లాల్లో, గల్లీల్లో ధర్నా చేస్తామని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ప్రాంగణం మంగళవారం ఉదయం ఉద్రిక్త వాతావరణాన్ని చూసింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జారీ చేసిన నోటీ-సులకు వ్యతిరేకంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగిన ఈ ధర్నాకు భారీ సంఖ్యలో జాగృతి కార్యకర్తలు తరలివచ్చారు. కవిత తన వ్యాఖ్యలతో ఈ వ్యవహారాన్ని పూర్తిగా రాజకీయ కుట్రగా అభివర్ణించారు. కేసీఆర్ తన గట్టి గుండెతోనే కాళేశ్వరం లాంటి మహత్తర ప్రాజెక్టును నిర్మించారని చెప్పారు. 'ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించబడ్డాయి. ఇలాంటి ప్రాజెక్టుపై ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. కాళేశ్వరం కమిషన్ కాదు, ఇది కాంగ్రెస్ కమిషన్. ప్రాజెక్టును బద్నాం చేయడమే వారికి గోల్,' అని విమర్శించారు. బీజేపీపై కూడా కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'తెలంగాణ బీజేపీ నేతలు కేంద్రాన్ని ప్రశ్నించడం లేదు. ఎన్డీఏలో చంద్రబాబు ఉన్నాడన్న కారణంతో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని పట్టించుకోవడం లేదు. ఒకే ఒక తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా నోరు విపించకపోవడం శోచనీయం. ఆయన కనీసం బకనచర్ల ప్రాజెక్టు విషయాని-కై-నా స్పందించాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురావాల్సిన బాధ్యతను కూడా ఈటల తీసుకోవాలి,' అన్నారు. ఈ ధర్నా సందర్భంగా పోలీసులు జాగృతి కార్యకర్తలను అరెస్ట్ చేసిన అంశాన్ని కూడా కవిత తీవ్రంగా ఖండించారు. 'మంచిర్యాల, రామగుండం ప్రాంతాల నుంచి ధర్నాకు వస్తున్న కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేయడం ఎంత దుర్మార్గం. ధర్నాను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోబోము. హైదరాబాద్‌లో అవకాశం ఇవ్వకపోతే, జిల్లాల్లో, గల్లీల్లో ధర్నాలు చేస్తాం. ఇది ఉద్యమం,' అని స్పష్టం చేశారు. తుదిగా, గోదావరి నీటిపై తెలంగాణకు వున్న హక్కును సాధించే వరకు తమ పోరాటం ఆగదని, తెలంగాణ జాగృతి ఉద్యమం మరోసారి సజీవంగా మారిందని కవిత జోష్ చూపించారు. ఈ ధర్నా ద్వారా కవిత తిరిగి బలమైన రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శించినట్టు- రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## 2027 నుంచి జనాభా లెక్కలు

**మొదటిపేజీ తరువాయి..** పేర్కొన్నాయి. ఈ జనాభా గణన రెండు దశల్లో నిర్వహించనున్నారు. మహిళలు, పురుషుల లెక్కింపుతో పాటు కులం, ఉపకులాలను లెక్కించి జాబితా రూపొందించనున్నారు. కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలోని 'రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా' పర్యవేక్షణలో జనాభా లెక్కలు నిర్వహిస్తారు. సాధారణంగా పదేళ్లకోసారి జనాభా లెక్కలు నిర్వహిస్తారు. చివరి సారి 2011లో దీన్ని నిర్వహించారు. 2021 జనాభా లెక్కలకు సంబంధించి 2020లోనే ఈ పక్రియ చేపట్టాల్సింది. కానీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడింది. ఎప్పుడు నిర్వహిస్తారనేదాని పైనా స్పష్టత లేకుండా పోయింది. సరైన సమయంలో నిర్వహిస్తామని 2024లో ఓ సందర్భంలో కేంద్ర మంత్రి అమిత్ షా తెలిపారు. 16 ఏళ్ల తర్వాత తొలిసారి జనాభా గణన నిర్వహించనున్నారు. ఇప్పటికే జనాభా లెక్కల వివరాల నమోదుకు సంబంధించి 30కిపైగా ప్రశ్నలను సిద్ధం చేసినట్లు- తెలుస్తోంది.

## అండర్ 19 మలేషియాలో రాణించిన వీరభద్రను అభినందించిన ఎంపీ సురేష్ షెట్కార్



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04 (జహీరాబాద్ ప్రతినిధి): ఇటీవల మలేషియా దేశంలో అండర్.19 లీగ్ పోటీల్లో భారత దేశం తరపున బిరదర్ వేరేందర్ ప్రాతినిధ్యం వహించి పలు మ్యాచుల్లో మంచి ప్రతిభ కనబర్చి రెండు మ్యాచుల్లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు నిలిచిన విషయాన్ని తెలుసుకున్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ అభినందించి భవిషత్తులో దేశం తరపున ప్రాతినిధ్యం వహించి ఇండియన్ ప్రీమియర్ లీగ్, భారత జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించి జహీరాబాద్ ప్రాంతానికి మంచి పేరు తీసుకొని రావడంతో పాటు తమ తల్లిదండ్రుల పేరు తీసుకొని రావాలని ఆకాంక్షించారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రచార కార్యదర్శి, జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని కప్పాడ్ గ్రామానికి చెందిన బిరదర్ మహేందర్, బిరదర్ శ్రీలత దంపతుల కుమారుడు 7 సంవత్సరాల వయస్సు నుంచే క్రికెట్ పై ఉన్న మక్కువను గుర్తించి హైదరాబాద్ క్రికెట్ కోచింగ్ క్యాంప్ లో జాయినింగ్ చేయించి కోచింగ్ ఇప్పిస్తూ దేశ విదేశాల్లో క్రికెట్లో పాల్గొనే విధంగా తండ్రి మహేందర్ దగ్గరుండి ప్రోత్సహిస్తున్నారు. అటు విద్యలో ఇటు క్రీడల్లో వీరెంధర్ రాణిస్తుండటంపై తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మలేసియాలో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచిన వీరేందర్ కి మాజీ ఐడిసి చైర్మన్ మొహమ్మద్ తన్వీర్, జిల్లా డిసిసి ఉపాధ్యక్షుడు మొహమ్మద్ ముల్తానీ, కోహిర్ మండల జడ్పిటిసి గరుగబయి రాందాస్, పార్లమెంట్ ఇంచార్జ్ గంకటి శుక్లవర్ధన్ రెడ్డి లు అభినందించారు.

## ప్రజా పాలన దరఖాస్తుల్లో అర్హులైన వారిని గుర్తించండి : మంత్రి దామోదర రాజనర్సింహ



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04 (సంగారెడ్డి ప్రతినిధి): ప్రజా పాలన కార్యక్రమాల్లో ప్రజల నుంచి వచ్చిన ధరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి, అర్హులైన వారికి ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను వేగంగా, న్యాయంగా అందజేయాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశం సందర్భంగా మంత్రి మాట్లాడుతూ%ా% ప్రజా పాలన కార్యక్రమాల్లో ప్రజల నుంచి వచ్చిన ధరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి, అర్హులైన వారికి ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను వేగంగా, న్యాయంగా అందజేయాలన్నారు. ప్రతి దరఖాస్తు ను నిర్లక్ష్యం చేయకుండా, అర్హతను పక్కాగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై ప్రత్యేకంగా చర్చించామని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల్లో అనవసరమైన జాప్యం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా స్టీల్, సిమెంట్ వంటి నిర్మాణానికి అవసరమైన పరికరాలను నిర్ణీత ధరలకు లభించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇసుక రీచ్‌లను మండల స్థాయిలో ఏర్పాటు చేయడం ద్వారా స్టీల్, సిమెంట్, సామగ్రి అందుబాటులో ఉండేలా చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంటి నిర్మాణానికి భూమి లేని వారు ఉండటాన్ని దృష్టిలో పెట్టుకుని, వారికి సర్దుబాటు చేయదగిన ప్రభుత్వ భూమిని గుర్తించాలి అని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన నిధుల విషయానికొస్తే, మహిళా సంఘాల ద్వారానే రుణాలను అందించాలని సూచించారు. స్వయం సహాయక మహిళా సంఘాలు ఈ విషయంలో కీలకపాత్ర పోషించాలన్నారు. దీనివల్ల మహిళల ఆర్థిక స్వావలంబన పెరగడంతోపాటు, నిర్మాణం వేగవంతం అవుతుందని అభిప్రాయపడ్డారు.

# నమ్మించి వెన్నుపోటు పొడిచిన కూటమి ప్రభుత్వం





కాకినాడ జిల్లా, జగ్గంపేట, జూన్ 04 (హైదరాబాద్ పల్స్ న్యూస్):
మాజీ ముఖ్యమంత్రి , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు వెన్నుపోటు దినంగా వైసిపి రాష్ట్ర వ్యాప్తంగా పిలుపు ఇవ్వడం జరిగిందని, దీనిలో భాగంగా జగ్గంపేట నియోజకవర్గంలో నిరసన కార్యక్రమం శాంతియుతంగా నిర్వహించడం జరిగిందని జగ్గంపేట నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ తోట నరసింహం అన్నారు. బుధవారం జగ్గంపేట శివారు కోనేటి వీధి వద్ద నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా చెవిలో పువ్వులు పెట్టుకొని బయలుదేరారు. నాలుగు మండలాల నుంచి భారీ స్థాయిలో వైసిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యం ఎన్నికల ముందు చాలా ఆబద్దపు హామీలు ఇవ్వడం జరిగిందని, ప్రజలు వాటిని నమ్మి ఓట్లు వేయడం జరిగిందన్నారు. అనేక రకాల ఆబద్ధపు కూడిన హామీలు ఇవ్వడం జరిగిందని, వారికి దమ్ము, ధైర్యం ఉంటే అమలు చేయాలన్నారు. సూపర్ 6 లో ఫించన్ విధానం ఒకటే అమలు చేయడం జరిగిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకం ఏమైంది.? అని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి నెలకు రూ. 3వేలు ఇస్తామన్నారని చెప్పారన్నారు. మహిళలు 18 సంవత్సరాలు దాటిని వారికి నెలకు 1500 ఇస్తామన్న హామీ ఏమైందన్నారు. రైతాంగానికి పెట్టుబడికి 200వేలు ఇస్తామని ఏమైందన్నారు. మీరు ఏ రకంగా వెన్నుపోటు పొడిచి టిడిపిలోకి వెళ్లారో జగ్గంపేట నియోజకవర్గ ప్రజలు అందరికీ తెలుసు అన్నారు. అప్పుడు తాను ఎంపీగా ఉన్నామన్నరు. జగ్గంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జగన్ కి వెన్నుపోటు పొడిచారని గుర్తు చేశారు. ఒక పార్టీ గుర్తు పై గెలిచి వేరే పార్టీలోకి వెళ్లడం వెన్నుపోటు కాదా అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రటరీ తోట రాంజీ,జగ్గంపేట మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గణేష్ రాజా. టౌన్ అధ్యక్షులు కాపరపు ప్రసాద్. తోట బాబ్జి,జగ్గంపేట నియోజకవర్గ వాణిజ్య విభాగ%శీ% అధ్యక్షులు కరుటూరి వీర్రాజు.కాకినాడ జిల్లా బూత్ కమిటీ అధ్యక్షుడు రఘురాం గండేపల్లి వైసిపి మండల అధ్యక్షులు మద్దిపట్ల రామకృష్ణ చౌదరి . గండేపల్లి మండల అధ్యక్షులు చలగల దొరబాబు.గోకవరం మండల పార్టీ అధ్యక్షులు పాటి రాంబాబు. రామకుర్తి మూర్తి. గోకవరం ఎంపీపీ శ్రీవల్లి వీరబాబు , నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుల్ల ఏడుకొండలు,కిర్లంపూడి పార్టీ అధ్యక్షులు పెనుగాటి రాజేష్,రామకుర్తి జగాలు. సప్ప రఘు. వరుపులు సూరిబాబు కరుటూరి శ్రీనివాస్. తోట అయ్యన్న. గుర్రం మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విత్తన స్వయం సమృద్ధే లక్ష్యంగా నాణ్యమైన విత్తనాల పంపిణీ



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04 (జహీరాబాద్ ప్రతినిధి):
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల పరిధిలోని గ్రామాల్లో ఎంపిక చేసిన అభ్యుదయ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించే కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయంతో కలిసి రంజోల్ రైతు వేదికలో పంపిణీ కార్యక్రమం చేపట్టారు. బసంత్ పూర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా.విజయ్ కుమార్ హాజరై ప్రస్తుతం రైతులకు ఇస్తున్న పెసర రకం ఎంజిజి-295, కంది డబ్లుఆర్జి-93 రకాల యొక్క లక్షణాలు, పంటసాగు మెలకువల పై రైతులకు అవగాహన కల్పించారు. స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు భిక్షపతి మాట్లాడుతూ పంటల నాణ్యమైన మూల విత్తనాన్ని ప్రతి గ్రామంలో ఎంపిక చేసిన అభ్యుదయ రైతులకు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ విత్తనంతో అభ్యుదయ రైతులు ఈ ఖరీఫ్ సీజన్లో సాగుచేసి వచ్చే దిగుబడిని తిరిగి ఆయా గ్రామాలలోని రైతాంగానికి విత్తన రూపంలో సరఫరా చేయాలని రైతులను కోరారు.మండల వ్యవసాయ అధికారి లావణ్య మాట్లాడుతూ ఈ కార్యక్రమం కింద జహీరాబాద్ మండలానికి 295 పెసర రకం 20 కిట్లు (ఒక కిట్టు 3 కిలోలు) అలాగే 93 కంది రకం 59 కిట్లు (ఒక కిట్టు 3 కిలోలు) కేటాయించడం జరిగిందన్నారు. పంట పూర్తి కాలంలో వివిధ దశల్లో క్షేత్ర సందర్శన నిర్వహిస్తామన్నారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రదీప్ కుమార్, రాజు, మనోహర్, స్రవంతి, శివప్రియ, వీరేందర్ రైతులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన వచ్చి ఏడాదైనా సందర్భంగా సంబరాలు

- **జగన్ పీడ విరగడై సంవత్సరం అయిన సందర్భంగా జగ్గంపేట నియోజకవర్గంలో సంబరాలుతుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ముగ్గుల పోటీలు, సంక్రాతి సంబరాలు**



కాకినాడ జిల్లా / కిర్లంపూడి జూన్ 4 (హైదరాబాద్ పల్స్ న్యూస్):నరకాసుడు లాంటి జగన్ పరిపాలన అంతమై ఏడాది, ప్రజా పరిపాలన ప్రారంభయ్యి సంవత్సరం అయినందుకు జగ్గంపేట నియోజకవర్గం వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు.. జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామం లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అదేశాల మేరకు జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో లో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందు గా జనసైనికులు వీరామహిళలు కనకదుర్గ దుర్గమ్మ ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆడపడుచులకు, వీరమహిళలకు ముగ్గుల పోటీ లు నిర్వహించారు.ఈ సందర్బంగా యోగా ని నిర్వహించారు.ఈ సందర్బంగా జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ మరియు రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ జన సైనికులకు వీర మహిళలకు స్వీట్స్ తినిపించి వేడుకలు జరుపుకున్నారు. తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో కిర్లంపూడి తామరాడ గ్రామంలో ముగ్గుల పోటీ లలో మహిళలు పాల్గొన్నారు.. అనంతరం జనసైనికులు వీర మహిళలు కార్యకర్తలు హోలీ నిర్వహించి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పాడి రైతుల పెండింగ్ బిల్లులు చెల్లింపాలని రాస్తారోకో



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04 (యాదాద్రి భువనగిరి): రాజాపేట మండల కేంద్రంలోని మిల్క్ చిల్లింగ్ సెంటర్ ఆవరణలో చైర్మన్లు సంధిల భాస్కర్, చింతలపురి వెంకట్రామ్ రెడ్డి మరియు పాడి రైతుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా చైర్మన్లు మాట్లాడుతూ... ఇప్పటివరకు ఓపికతో సహనంతో మదర్ డైరీ పైన ఉన్న నమ్మకంతో నెలల తరబడి పాల బిల్లులు రాకున్నా ఊరుకోవడం జరిగింది, కానీ మా సహనాన్ని చేతగాని తనముగా భావించి పాడి రైతు గోసను పట్టించుకోవడం లేదు. ఈనెల 6 తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలేరు నియోజకవర్గానికి 1500 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నారు కాబట్టి, మా మదర్ డైరీ కి కూడా విజయ డైరీ ఇచ్చినట్టే కొంత నిధిని తక్షణమే మంజూరు చేయాలని కోరడం జరిగినది. ఈ సందర్భంగా ఈ ప్రాంత ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చొరవ తీసుకొని భారీ బహిరంగ సభలో సీఎం గారి నోట మదర్ డైరీనీ ఆదుకుంటాం అనేటువంటి స్పష్టమైన హామీ వచ్చే విధంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బాధ్యత తీసుకోవాలని కోరడం జరిగినది. ఒకవేళ హామీ రాకపోతే ఖచ్చితంగా పాడి రైతులందరూ రోడ్లెక్కి ధర్నాలు చేయాల్సి వస్తుందని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజాపేట మండలంలోని చైర్మన్లు మరియు రైతు సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కల నెరవేర్చడమే రేవంత్ ప్రభుత్వ లక్ష్యం

**కాంగ్రెస్ పార్లమెంట్ నేత డాక్టర్ ఎస్.ఉజ్వల్ రెడ్డి**



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04 (జహీరాబాద్ ప్రతినిధి):
రాష్ట్రంలోని ప్రతి పేదవారికి సొంత ఇంటికల నెరవేరాలన్నది సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నేత డాక్టర్ సిద్దం. ఉజ్వల్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా మొగడంపల్లీ మండలంలోని మాడ్గి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన భూమి పూజలో ఉజ్వల్ రెడ్డి పాల్గొని కొబ్బరికాయ కొట్టి, పునాదులు తీసి పనులు ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ముబీన్, మాజీ సోసైటి చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి, మొగడంపల్లీ మండల మాజీ కోఆప్షన్ మెంబర్ హర్షద్ పటేల్, ఎంపిడివో, వివిధ శాఖల అధికారులు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04 (యాదాద్రి భువనగిరి జిల్లా):
తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు, ప్రజల నాయకుడు పేదల పెన్నిధి గడ్డం ప్రసాద్ కుమార్ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాదపూర్వంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గడ్డం ప్రసాద్ కి యదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. అదేవిధంగా ఈ నెల జూన్ 6వ తేదీన జరిగే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు ఆహ్వానించారు.

# ప్రేమ, కరుణ కలిగి సాటి మనిషికిసాయం అందించడమే సర్వమత సారం ఎమ్మెల్యే మాణిక్ రావు



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04 (జహీరాబాద్ ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం బుధవారం నాడు జీర్లపల్లి గ్రామంలో నూతన చర్చ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే మాణిక్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ ఒకరిపట్ల ఒకరు ప్రేమ, కరుణ, జాలి కలిగి సాటి మనిషికి సాయం అందించడమే ఇదే సర్వమత సారమన్నారు. నూతన చర్చి ప్రారంభహెూత్సవ శుభములు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, మాజి ఎంపీటీసీ ప్రవళిక , యువ నాయకులు మిథున్ రాజ్, మాజి సర్పంచ్ లు ప్రభు పటేల్, బస్వరాజ్, నాయకులు సంజీవ్ కిష్టయ్య, రామచందర్, చంద్రశేఖర్, ఆశప్ప , పాస్టర్ లు విజయ్ కుమార్ ,జాన్, రాజు, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక



# వరుపుల రాజా మెమోరియల్ మెగా క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

ఏలేశ్వరం, జూన్ 04 (హైదరాబాద్ పల్స్ న్యూస్):
కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం, ఏలేశ్వరంలో జూనియర్ కాలేజీ గ్రౌండ్ నందు చేపట్టిన వరుపుల రాజా స్మారక మెగా క్రికెట్ టోర్నమెంట్ గ్రౌండ్ టీం మరియు బొదిరెడ్డి గోపి యువసేన ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్రస్థాయిలో చేపట్టిన ఈ క్రికెట్ టోర్నమెంట్ కు 40 టీంలు పాల్గొనగా 22 రోజుల పాటు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రథమ స్థానంలో ఏలేశ్వరానికి చెందిన బ్యాడ్ బాయ్స్ టీం విజయం సాధించగా, రన్నర్ గా జగ్గంపేటకు చెందిన వారియర్స్ టీం నిలిచింది. గెలుపొందిన టీములకు ప్రథమ బహుమతి 50 వేలు నగదు షీల్డ్ ను యువనేత బొదిరెడ్డి గోపి సమకూర్చగా స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చేతుల మీదుగా అందజేసారు. రన్నర్ టీంకు 30000 రూ.నగదు షీల్డ్ ను ముగడ శ్రీనివాస్ సమకూర్చగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి చేతులు మీదుగా అందజేసారు.



శిడగం బాలు, కిలారీ రాంబాబు, గొంతిరెడ్డి రవి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, సిరీస్ లకు సమకూర్చగా స్థానిక ఎస్సై రామలింగేశ్వరరావు, స్థానిక నేతల చేతుల మీదుగా అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ గెలుపొందిన ప్రథమ, ద్వితీయ టీంలను అభినందించారు. యువత క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని సూచించారు. బొదిరెడ్డి గోపి మాట్లాడుతూ దివంగత పరుపులు రాజా స్మారక మెగా క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొన్న ప్రతి టీంకు అభినందనలు తెలిపారు.సుమారు 20 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా పాల్గొన్న క్రికెట్ టీమ్లకు అన్ని వసతులు కల్పించిన కమిటీ సభ్యులను అభినందించారు. ప్రథమ స్థానంలో నిలిచిన ఏలేశ్వరం బ్యాడ్ బాయ్స్ టీంను,రన్నర్ గా నిలిచిన జగ్గంపేటకు చెందిన వారియర్స్ టీం ను అభినందించారు.స్థానిక ఎమ్మెల్యే సత్యప్రభ సూచనలతో రానున్న రోజుల్లో ఏలేశ్వరంలో ఉన్న ఆట స్థలానికి అన్ని వసతులు కల్పించి మెరుగ్గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాళ్ల జగదీష్, కర్రోతు గాంధీ, శంఖాన బాబ్జి, రుచి రమేష్, అనంతారపు రాజు, ఇన్చార్జి ప్రిన్సిపల్ కారోతు బాబ్జి, సిడగం ఫణి, ప్రభాకర్, గ్రౌండ్ టీం సభ్యులు పలువురు క్రీడాభిమానులు పాల్గొన్నారు.



# మంజీరా నదిలో దూకి మహిళా ఆత్మహత్య?



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04 (నారాయణఖేడ్ ప్రతినిధి):
సంగారెడ్డి జిల్లా మనూరు మండలం రాయిపల్లి గ్రామంలోనీ శశికల అనే మహిళా గత కొన్ని రోజులుగా తరచూ కడుపు నొప్పితో బాధపడుతూ పలుమార్లు నొప్పి రావడంతో కడుపునొప్పి భరించలేక మంజీర నదిలో దూకి శశికల ఆత్మహత్య చేసుకుంది. పొలంలో పనికి వెళ్తానని ఇంట్లో చెప్పి, వెళ్లి ఆత్మహత్య చేసుకున్నట్లు వాళ్ళ నాన్న ఈశ్వర్ తెలిపారు. మనూర్ ఎస్.ఐ శంకర్ కేసు నమోదు చేసుకొని విచారణ చేపడుతునట్లు తెలిపారు.

# ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జీవో 49తో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా

- ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది మాజీ ఎంపి సోయం బాపూరావు



ఆదిలాబాద్ జిల్లా, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04: రాష్ట్ర సచివాలయంలో ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క ని మర్యాద పూర్వకంగా కలిసి ఇటీవల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జీవో 49 వల్ల అడవులను నమ్ముకొని బ్రతికే ఆదివాసులునుపక్కన ఉన్న మహారాష్ట్ర నుండి ఏనుగులు, పులులు వస్తున్నాయని వాటి సంరక్షణ కోసం అడవికి దూరం చెయ్యాలనే కుట్రలు చేస్తుందన్నారు. పులులకు, ఏనుగులకు రక్షణ ఇచ్చే అటవీ అధికారులు మనుషులకురక్షణ ఎందుకు ఇవ్వడం లేదని,జీవో 49ను చూపించి అటవీ అధికారులు ఆదివాసులను అడవుల నుండి తొలగించే కుట్రలు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వం తీసుకు వచ్చిన జీవో 49 వల్ల ఆదివాసులను వారి వ్యవసాయ భూములను సాగుచేయకుండా, టైగర్ జోన్ల, కంజర్వేషన్, రిజర్వుడు అటవీ ప్రాంతాల పేరుతో సిర్పూర్, కాగాజ్ నగర్ ఆసిఫాబాద్ నియోజకవర్గంలో దాదాపు 250 గ్రామాల్లోని ఆదివాసులను అడవుల నుండి వెళ్లగొట్టేందుకు కుట్రలు చేస్తున్నారన్నారని మాజీ ఎంపి సోయం బాపూరావుజిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్కదృష్టికి తీసుకు వచ్చారు.ఆదిలాబాద్ ఇంచార్జ్ మంత్రి సీతక్కమాట్లాడుతు ఈ జీవో నెంబర్ 49తో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న దమనఖాండను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికీ తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. కచ్చితంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆదివాసులకు న్యాయం చేస్తామని ఇంచార్జ్ మంత్రి సీతక్క స్పష్టమైన హామీ ఇచ్చారు.

# బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం జిల్లా ఎస్పీ

- అనారోగ్య కారణంతో స్వర్గస్తులైన పిసిఆర్ సబ్ ఇన్స్పెక్టర్ కె శివాజీ
- అంతిమ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన జిల్లా ఎస్పీ.
- తక్షణ సహాయార్థ 30 వేలు కుటుంబ సభ్యులకు అందజేత జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



ఆదిలాబాద్ జిల్లా, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04 : ఆదిలాబాద్ జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నందు విధులు నిర్వహిస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ కుట్టే శివాజీ గత సంవత్సరం పక్షవాతం కారణంతో అనారోగ్య బారిన పడినారు. అలా అనారోగ్య బారిన పడిన అధికారికి పిసిఆర్ పోలీస్ కంట్రోల్ రూమ్ విధులను కేటాయించారు. మంగళవారం సాయంత్రం అనారోగ్య బారిన పడడంతో హుటాహుటిన కుటుంబ సభ్యులు రిమ్స్ ఆసుపత్రికి తరలించారు అప్పటికే శివాజీ పరమపదించడం జరిగిందని డాక్టర్ నిర్ధారించారు. ఈ సందర్భంగా ఈరోజు సంజయ్ నగర్ నందు గల స్వగృహంలో కుట్టే శివాజీ అంత్యక్రియల కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పాల్గొని పార్థివ దేహానికి పూలతో నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు. కుట్టే శివాజీ 1989 బ్యాచ్ కానిస్టేబుల్ చెందిన వారు, అంచలంచలుగా సబ్ ఇన్స్పెక్టర్ స్థాయి వరకు ఎదిగి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నందు విధులు నిర్వర్తించడం జరిగింది. కుటుంబ సభ్యులకు దహన సంస్కారాల నిమిత్తం అత్యవసరంగా 30 వేల రూపాయలను జిల్లా పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు ద్వారా అందజేశారు. అంతిమ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటుగా ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణాకర్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి వెంకటి, సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం సభకు వేలాదిగా తరలివచ్చి విజయవతం చేయండి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04 (యాదాద్రి భువనగిరి జిల్లా):
తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామ వేదికగా సుమారు 1500కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర శాఖల మంత్రులు రానున్న నేపథ్యంలో బహిరంగ సభ స్థలాన్ని, ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరిశీలించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ... జూన్ 6 వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అలేరు నియోజకవర్గ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం కోసం వస్తున్న సందర్భంగా సభ స్థలాన్ని, ఏర్పాట్లును పరిశీలించడం జరిగిందన్నారు. ఆలేరు నియోజకవర్గానికి 1500 కోట్ల రూపాయల తో అభివృద్ధి పనుల కోసం శంకుస్థాపన చేయడం జరుగుతుందని, ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రి, ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు, రోడ్లు భవనాల శాఖ మంత్రి, ఇతర మంత్రులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
అదేవిధంగా మోటకొండూరును కేవలం మండలంగా చేసి గత ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదని, అందుకే ఈ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల కోసం మూడు ప్రభుత్వ కార్యాలయాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. వీటన్నింటిని శంకుస్థాపన చేసేందుకు జూన్ 6వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర మంత్రులు తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామానికి రానున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆలేరు నియోజకవర్గం ఉమ్మడి నల్గొండ నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, యువకులు, తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు.

# రాహుల్ గాంధీ చేసింది రాజద్రోహం: జేపీ నడ్డా




హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04 (నేషనల్ బ్యూరో): ట్రంప్‌కు మోడీ భయపడ్డాడు. అందుకే పాకిస్తాన్‌తో కాల్పుల విరమణకు అంగీకరించాడు అంటూ కాంగ్రెస్ కీలక నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేతలు భగ్గుమంటున్నారు. తాజాగా రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా స్పందించారు. రాహుల్ గాంధీ భారత సైన్యాన్ని అవమానించారు. సైన్యాన్ని అవమానించేలా మాట్లాడటం దురదృష్టకరం మాత్రమే కాదు, భారత సైన్యానికి, 140 కోట్ల మంది భారతీయులకు తీవ్ర అవమానం. రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు రాజద్రోహం కంటే తక్కువ కాదు అని నడ్డా అన్నారు. ఇదిలా ఉంటే.. భారత్–పాక్‌ల మధ్య తలెత్తిన ఘర్షణ అణ్వాయుధ యుద్ధంగా మారకుండా 'డీల్' కుదిర్చినందుకు గర్వపడుతున్నానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. బుల్లెట్లను కాకుండా వాణిజ్యాన్ని ఉపయోగించడం ద్వారా యుద్ధాన్ని ఆపినట్టు చెప్పారు. ప్రస్తుతం అంతా బాగుందని అన్నారు.

# ప్రాచీన నాణేలు అని అమ్మితే కోనవద్దు



ఆదిలాబాద్ జిల్లా, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04: ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో కొందరు వ్యక్తులు ప్రాచీన నాణేలు అని చెప్పి నమ్మించి సాధారణ ప్రజలకు వాటిని ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారు అనే సమాచారం మేరకు బుధవారం రోజు ఇచ్చోడ లో తనికి నిర్వహించగా ఒక వ్యక్తి వద్ద వన్అనా అని కాయిన్ లభించినది, అట్టి కాయిన్ ని స్వాధీన పరచుకుని దాని పై దర్యాప్తు నిర్వహించడం జరుగుతుంది కావున ఎవరైనా వ్యక్తులు ప్రాచీన నాణాలు అని వాటిని అమ్మడానికి వస్తే అట్టి వ్యక్తుల మాటలు నమ్మవద్దని వాటిని కొని మోసపోవద్దని ఇచ్చోడ సీఐ బి రాజు ఒక ప్రకటనలో తెల్పినారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ ఎస్ఐ పురుషోత్తం, పోలీసు సిబ్బంది పాల్గన్నారు.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editors Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.